@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 13 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04

# గుర్తు పెట్టుకో.. నీ అధికారం 45 రోజులే

## కాంగ్రెస్ నాయకుల ఫోన్లపై పోలీసులు నిఘా

- అధికార పార్టీకి అనుకూలంగా డీజీపీ వ్యవహారం
- డీజీపీని తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్
- మాకార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారు
- పోలీసుల తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి





హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్12: కాంగ్రెస్ నాయకుల ఫోన్లపై పోలీసులు నిఘా పెట్టారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల వేళ వేగులుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. గురువారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..' కాంగ్రెస్ నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర డీజీపీని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారిపై నిఘా పెట్టారు. మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి మిగతా 2లో..



# ప్రజలకు, ప్రభుత్వానికి వారధి గవర్నర్

- స్పీడ్ బ్రేకర్‌గా పనిచేయడం ద్వారా ప్రమాదాలకు అడ్డుకట్ట
- గవర్నర్ తమిళసై

చెన్నై, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 12: రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వారధిగానే గాకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య గవర్నర్ ఉన్నారని గవర్నర్ తమిళసై అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధి మాత్రమే గవర్నర్ కాదు. ప్రజలకు వారధి కూడా. వాళ్లతో చాలా ఆప్యాయంగా ఉంటారు. అలా ఆప్యాయంగా ఉండటాన్ని ఇతరులు తీవ్రంగా విమర్శిస్తారు. గవర్నర్ చాలా కాలంగా రాజ్యాంగ బద్ధంగా ఉన్నారు. వారికి వారి సొంత నియమాలు, విధులు ఉన్నాయి. కానీ నాలుగు గోడల మధ్యే ఉండిపోతున్నారు. వారు బయటకు రావడానికి ఎక్కువ మంది ఇష్టపడరని అన్నారు. రైజ్ ఆఫ్ ద సౌత్' అనే అంశంపై ఏబీపీ 'ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్' సెమినార్ చెన్నైలో జరుగుతోంది. దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు సినిమా, రాజకీయాల్లో మహిళల పాత్ర, 2024 లోక్ సభ ఎన్నికలపై తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. మిగతా 2లో..

# జైల్లో చంద్రబాబుకు అస్వస్థత

- హుటాహుటిన వైద్యులకు కబురు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు



రాజమండ్రి, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 12: టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్ర బాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో మరోమారు అస్వస్థతకు గుర య్యారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత భారీగా ఉండటంతో బాబు ఒక్కసారిగా డీ హైడ్రేషన్‌కు గురయ్యారు. ఈ విషయంపై జైల్లో ఉన్న వైద్యాధికారికి చంద్ర బాబు ఫిర్యాదు చేశారు. అనంతరం బాబుకు పరీక్షలు చేసి ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. ఆయన ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అయితే.. గురు వారం కూడా మరోసారి అస్వస్థతకు గురయ్యారు. మిగతా 2లో..

# షర్మిల పార్టీతో పొత్తుకు కాంగ్రెస్ దూరం


- ఒంటరిగా బరిలోకి దిగాలని నిర్ణయం
- పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటన



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 12: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల నిర్ణయించారు. కాంగ్రె స్‌తో పొత్తుకు ప్రయత్నించినా పెద్దగా స్పందన లేకపోవడంతో ఆమె ఒంటరి పోరు చే యాలని నిర్ణయించినట్లు సమాచారం. మిగతా 2లో..

# దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో

- దక్షిణ మధ్య రైల్వే జోన్ బాదుడు షురూ
- ప్రయాణికులకు రైల్వే చార్జీలు తలకు మించిన భారం



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్): దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ బాదుడు షురూ చేసింది. పేద, మధ్య తరగతుల ప్రయోజనాలు పక్కన పెట్టి ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. పండుగల సందర్భంగా నగర వాసులు తమ సొంతూళ్లకు వెళ్తుంటారు. ఇదే అదునుగా భావించిన దక్షిణ మధ్య రైల్వే రెగ్యులర్ విధానంలో కాకుండా ప్రత్యేక మిగతా 2లో..




# 40 మంది చిన్నారులను నరికేశారు!

వాషింగ్టన్, అక్టోబర్12: హమాస్ మారణహోమం సృష్టిస్తోంది. వేలాది మంది ఇజ్రాయిల్ ప్రజల్ని చంపేస్తోంది. కిబుజిమ్‌లో హమాస్ ఫైటర్లు బీభత్సం సృష్టించారు. మహిళలు, చిన్నారులు, పసిపిల్లలు, వృద్ధుల్ని అత్యంత కిరాతకంగా చంపేస్తున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదుల తరహాలో హమాస్ తీవ్రవాదులు రెచ్చిపోతున్నారు. కిబుజిమ్‌లో సుమారు 40 మంది చిన్నారుల్ని హమాస్ నరికివేసినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళాలు పేర్కొన్నాయి. పసి పిల్లలను చంపేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, హమాస్ ఇలాంటి దాడులకు పాల్పడుతుందని తొలుత మిగతా 2లో..

# న్యూస్ క్లిక్‌కు బిగుస్తోన్న సీబీఐ ఉచ్చు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 12: ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ గత కొన్ని రోజులుగా వార్తల్లో వినిపిస్తున్న పేరు. చైనా నుంచి నిధులు అందుతున్నాయనే ఆరోపణలతో దాని వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థను ఇటీవల ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడం కలకలం రేపింది. సీబీఐ కూడా రంగంలోకి దిగి దర్యాప్తు చేపడుతోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ ఇళ్లు, ఆఫీస్‌లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. ఏకకాలంలోఇళ్లు, ఆఫీస్‌లో తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే, ఆ సంస్థలో పనిచేసే సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగుల మిగతా 2లో..





# జైల్లో చంద్రబాబుకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

దీంతో హుటాహుటిన వైద్యులు జైల్లో పరీక్షలు నిర్వహించారు. చంద్రబాబు చర్మ సంబంధిత అలర్జీ వచ్చిందని వైద్యులు గుర్తించారు. దీంతో.. చర్మవ్యాధి వైద్య నిపుణులను పంపించాలని జైలు అధికారులు రాజమహేంద్రవరం జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు. అత్యవసరంగా పంపించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను జీజీహెచ్ అధికారులు కేటాయించారు. సెంట్రల్ జైలుకు వెళ్లిన వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సునీత దేవి వైద్య పరీక్షలు నిర్వహించి.. అనంతరం సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చి జీజీహెచ్‌కు వెళ్లారు. వైద్యులు నిశితంగా మరోసారి పరీక్షలు చేశాక.. ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలి..? ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ రాత్రికి చంద్రబాబు ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ కూడా రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బాబు అనారోగ్యంగా ఉన్నారని తెలియడంతో కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఆయన అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని టీడీపీ నేతలు, కార్యకర్తలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు సైతం ప్రారంభించారు. జైల్లో చంద్రబాబుకు సరైన వసతులు లేవని కనీసం వేడి నీళ్లు కూడా ఇవ్వట్లేదని.. బ్యారక్‌లో ఎండతీవ్రత ఎక్కువగా ఉందని మొదట్నుంచీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న విషయం తెలిసిందే. ఆ మధ్య హైకోర్టు, ఏసీబీ కోర్టుకు ఇదే విషయాన్ని బాబు తరఫు లాయర్ సిద్ధార్థ లూథ్రా కూడా వివరించారు. అయినప్పటికీ ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది. అయితే అప్పుడే హౌస్ కస్టడీకి ఇచ్చి ఉన్నా.. లేకుంటే బెయిల్ ఇచ్చి ఉన్నా ఈ పరిస్థితి వచ్చేది కాదని టీడీపీ శ్రేణులు ఒకింత ఆవేదన చెందుతున్నాయి. ఇప్పటికే రెండుసార్లు బాబు అస్వస్థతకు గురవ్వడంతో మెరుగైన వైద్యం అందించాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు. శుక్రవారం నాడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి.. పలువురు టీడీపీ కీలక నేతలు ములాఖత్ కాబోతున్నారని తెలిసింది.

# షర్మిల పార్టీతో పొత్తుకు కాంగ్రెస్ దూరం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని గత కొద్ది రోజులుగా చర్చ నడుస్తోంది. ఇన్నాళ్లు జరిగిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిసైడ్ అయ్యారు. 119 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయించిన షర్మిల... బీఫామ్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాలేరులో పోటీ చేయా లని తనపై ఒత్తిడి ఉందని తనతో పాటు అనిల్, విజయ కూడా పోటీ చేయాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నట్టు షర్మిల తెలిపారు. అవ సరం అనుకుంట్ వారు కూడా బరిలో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగు కోసం కాంగ్రెస్‌తో చర్చలు జరిపినట్టు పేర్కొన్నారు షర్మిల. బీఆర్ఎస్‌ను ఓడించాలంటే కలిసి ఉంటే బాగుంటుందని భావించామన్నారు. అందుకే ఓటు చీలిపోకుండా కలిసి పోటీ చేయా లని చర్చలు జరిపినట్టు వివరించారు. అయితే అవి సత్ఫలితాలను ఇవ్వలేదని అందుకే ఒంటరి గానే బరిలోకి దిగబోతున్నట్టు తెలిపారు. కచ్చితంగా భారీ విజయం సాధించి వైఎస్ఆర్ పాలన తీసుకొని వస్తార మన్నారు. ఈ మేరకు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ క్యాడర్‌ను వైస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల సిద్ధం చేస్తున్నారు. గురువారం నాడు వైస్సార్టీపీ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో పోటీ చేస్తాం. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. పాలేరు సహా మరో స్థానం నుంచి పోటీ చేస్తా. అమ్మ విజయలక్ష్మి, అనిల్‌కుమార్ కూడా పోటీ చేయాలని పార్టీ నుంచి డిమాండ్‌లో ఉంది. అవసరమైతే విజయలక్ష్మి కూడా పోటీ చేస్తారు. తెలంగాణలోని 119 స్థానాల్లో పోటీ



చేస్తాం. బీఫామ్‌ల కోసం నేతలు దరఖాస్తు చేసుకోవాలి. కాంగ్రెస్‌తో కలిసి వెళ్తే వ్యతిరేక ఓటు చీలదనుకున్నాం. కాంగ్రెస్‌తో చర్చలు జరిపాం.. 4 నెలలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం కోసం ఎదురుచూశాం. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సంక్షేమ పాలనను తీసుకువస్తా అని షర్మిల పేర్కొన్నారు.

## మంత్రి వేములకి మాతృవియోగం

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్12:

రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ కొద్ది సేపటి క్రితం హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంజులమ్మకునగరంలోని ఓదవాఖానలో చికిత్స అందిస్తున్నారు. కాగా, నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో రేపు ఉదయం అంత్యక్రియలు జరుగనున్నాయి. మంజులమ్మ మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

## అత్తను కాల్చి చంపిన అల్లుడు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్12:

కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ అత్తను కాల్చి చంపాడు. గుండ్లసింగారంలో జరిగిన ఘటన.. హన్మకొండ జిల్లాలో సంచలనం సృష్టించింది. మృతురాలిని కమలమ్మగా గుర్తించగా.. నిందితుడిని ప్రసాద్‌గా గుర్తించారు. ప్రసాద్ రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. డబ్బుల విషయంలో అత్తా అల్లుడి విషయంలో వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రసాద్ భార్యతో కలిసి గుండ్ల సింగారం గ్రామానికి వచ్చాడు. డబ్బుల విషయంలో మరోసారి మాటామాట పెరగడంతో కోపోద్రిక్తుడైన ప్రసాద్ గన్‌తో కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది. దీంతో కమలమ్మ అక్కడికక్కడే మృత్యువాతపడింది. కాల్పులకు పాల్పడిన కానిస్టేబుల్‌పై కుటుంబ సభ్యులు దాడి చేశారు. కానిస్టేబుల్ ప్రసాద్ తలకు తీవ్ర గాయాలకు కాగా.. ఆసుప్రతికి తరలించారు. వెంటనే అతన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించగా.. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారును పోలిన గుర్తులను తొలగించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన బీఆర్ఎస్

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్12:

కారును పోలిన గుర్తులను తొలగించేలా ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లో ఉన్న రోడ్డు రోలర్‌లాంటి గుర్తులతో బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొనగా.. దీనిపై నేడు విచారణకు వచ్చే అవకాశం ఉన్నది. అయితే, బీఆర్ఎస్ ఎన్నికల గుర్తయిన కారును పోలిన గుర్తులను ఏ పార్టీ, అభ్యర్థికి కేటాయించొద్దని ఎన్నికల కమిషన్‌ను బీఆర్ఎస్ కోరుతూ వస్తున్నది. 2011లో రోడ్డు రోలర్‌ను ఎన్నికల కమిషన్ తొలగించింది. గుర్తును మళ్లీ ఎన్నికల కమిషన్ చేర్చడంతో అభ్యంతరం తెలుపుతున్నది. రోడ్డు రోలర్‌తో పాటు చపాతి రోలర్, సోప్‌డిష్, టెలివిజన్, కుట్టుమిషన్, ఓడ, ఆటోరిక్షా, ట్రక్కు గుర్తులు కారును పోలి ఉండడంతో త్వరలో జరిగే ఎన్నికల్లో ఎవరికీ కేటాయించొందని బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసింది. ఆయా గుర్తులతో బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఈసీ దృష్టికి తీసుకెళ్లింది. ఇటీవల కేంద్రం ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించిన సందర్భంలోనూ కారు గుర్తును పోలిన ఫ్రీ సింబల్స్‌ను తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది. అయితే, ఇప్పటి వరకు ఎన్నికల సంఘం స్పందించకపోవడంతో పిటిషన్‌ను దాఖలు చేసింది.

## సత్యనారాయణస్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్12:

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం సతీసమేతంగా అన్నవరం ఆలయానికి చేరుకున్న మంత్రి ఎర్రబెల్లి.. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని ఆయల పండితులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ) నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం, ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## 40 మంది చిన్నారులను నరికేశారు!

(మొదటి పేజీ తరువాయి)

నమ్మలేదని, కానీ సాక్ష్యులు చెబుతున్న విషయాలు భయానకంగా ఉన్నట్లు ఐడీఎఫ్ ప్రతినిధి జోనాథన్ కన్‌రికస్ తెలిపారు. మహిళలు, చిన్నారుల చేతులకు సంకెళ్లు వేసి నరికివేస్తున్నారని ఆయన అన్నారు. హమాస్ క్రూరత్వానికి ప్రపంచానికి చూపేందుకు.. కిబుజిమ్ ప్రాంతానికి అంతర్జాతీయ జర్నలిస్టులను తీసుకువెళ్లారు.

## అమెజాన్ త్వరలో భారత్‌లో ఇంటర్నెట్ సేవలు

- 2024 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఈ సేవలను అందుబాటులోకి
- 2026నాటికి సగానికిపైగా ఉపగ్రహాలను నింగిలోకి పంపాలని అమెజాన్ లక్ష్యం

న్యూఢిల్లీ (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్12:

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ త్వరలోనే భారత్‌లో ఇంటర్నెట్ సేవలు అందించబోతున్నది. ఉపగ్రహ ఆధారిత బ్రాడ్‌బ్యాంట్ ఇంటర్నెట్ సేవలైన ప్రాజెక్ట్ కైపర్‌ను ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్న కంపెనీ.. ఇందుకోసం వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తున్నది. వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించేందుకు లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో 3,236 ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నది. ప్రాజెక్టులో భాగంగా 2026నాటికి సగానికిపైగా ఉపగ్రహాలను నింగిలోకి పంపాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకున్నది. అమెజాన్ ఈ-కామర్స్‌తో పాటు ప్రైమ్ వీడియో సేవలను విస్తరించేందుకు దోహదపడనున్నది. ఈ క్రమంలో భారత్‌లోనూ శాటిలైట్ సేవలను ప్రారంభించేందుకు రెగ్యులేటరీ ఆమోదం పొందేందుకు అమెజాన్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఎెఔ-ూఖంఇవ)కి దరఖాస్తు చేసిందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రాజెక్ట్ కైపర్‌కు భారత్లో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అందించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఆనీు) నుంచి శాటిలైట్ సర్వీసెస్ అనుమతి కూడా కావాల్సి ఉంటుంది. శాటిలైట్ ద్వారా తక్కువ ధరకే వన్ జీబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ సేవలు అందించే అవకాశాలున్నాయి. భారత్‌లోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా తక్కువ ధరలకే బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయని పేర్కొన్నాయి.

## ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా గవర్నర్..

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ అయిన తమిళిసై సౌందరరాజన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ..మనం చెప్పే ప్రతిదానిపై గవర్నర్‌లు సంతకం చేసి రబ్బరు స్టాంపులా పంపాలనే ఆలోచన రావడం కరెక్ట్ కాదు. గవర్నర్లు స్పీడ్ బ్రేకర్ల లాంటి వాళ్లు కాబట్టి ప్రమాదాల నుంచి కాపాడటానికే తప్ప అవి మన ప్రయాణానికి అడ్డంకి అని చెప్పలేం. ఇలాంటి స్పీడ్ బ్రేకర్లు లేకపోతే బండిని ఎక్కడో ఒక చోట ఢీ కొడుతుందన్నారు. ఫైళ్లను గవర్నర్‌కు ఎందుకు పంపుతారు? దాన్ని పరిశీలించి చట్టప్రకారం ఉందో లేదో పరిశీలించి వెనక్కి పంపుతామని, ఒకవేళ ఉంటే సంతకం చేస్తామన్నారు. గవర్నర్ రాజ్యాంగం ప్రకారమే నిర్ణయం తీసుకోవాలా లేక ఏది సరైనదో, ఏది తప్పో డిసైడ్ చేయాలా? అన్నదానిపై స్పందిస్తూ.. రాజ్యాంగం ప్రకారం ఏది సరైనదో, ఏది తప్పో నిర్ణయించుకోవాలన్నారు. తమిళనాడు గవర్నర్‌గా డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ఉంటే నీట్ మినహాయింపు బిల్లు, ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ బ్యాన్ బిల్లులపై ఎలా నిర్ణయం తీసుకునేవారని అడగ్గా.. నీట్ మినహాయింపు బిల్లు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. తమిళనాడు గవర్నర్‌గానే కాకుండా ఒక వైద్యురాలిగా కూడా నేను భిన్నంగా నిర్ణయం తీసుకునేదాన్ని. ఎందుకంటే నేను ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాను. గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో చదివాను. అందుకే ప్రభుత్వ కళాశాలలు, ప్రైవేటు కళాశాలల్లో ఎంపికైన విద్యార్థుల నైపుణ్యాల్లో ఎలాంటి మార్పు వస్తుందో తెలుసుకుని మొదటి నుంచి వారికి అండగా నిలుస్తున్నాను. డాక్టర్‌గా నీట్ అవసరమని చెప్పాను. అలా డిసైడ్ అయ్యేదాన్నని అన్నారు. ఆన్ లైన్ బిల్లు రాజ్యాంగం ప్రకారం కేంద్ర జాబితాలో ఉందా లేక రాష్ట్ర జాబితాలో ఉందా అనే వివాదం ఉంది. కేంద్ర జాబితాలో ఎప్పుడు ఉండాలనేది వారే నిర్ణయించుకోవాలి. కాబట్టి నేను వాటిని తిప్పి పంపేదాన్నని అన్నారు. గవర్నర్‌గా ప్రజల కోసం పని చేస్తున్నాను. మార్పులుగా మనం భావించేవి కొందరికి రాజకీయ ఎత్తుగడలుగా అనిపించవచ్చు. ఇదీ గవర్నర్ ముందున్న సమస్య. గవర్నర్లే బాధ్యత వహించాలి. వాటిని వ్యతిరేకించకూడదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గవర్నర్ అవసరం ఉందంటారు. అధికారంలో ఉన్నప్పుడు అవసరమా అంటారు? ముఖ్యమంత్రులు గవర్నర్లను కలవడం మానేస్తున్నారు. నేను రాజకీయాలను మిస్ అవుతున్నాను. కానీ గవర్నర్ పదవి ద్వారా ప్రజలకు సాయం చేసే స్థితిలో ఉండటం సంతోషంగా ఉంది. నాపై విసిరిన రాళ్లతో కోటను నిర్మిస్తాను' అని అన్నారు.

## గుర్తు పెట్టుకో.. నీ అధికారం 45 రోజులే

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణ పోలీసులను హెచ్చరిస్తున్నా.. కాంగ్రెస్‌కు సాయం చేసేవారిని బెదిరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. బిడ్డా కేటీఆర్.. గుర్తు పెట్టుకో. నీ అధికారం 45రోజులే.... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకు ఇంత మిత్తితో చెల్లిస్తాం. అరవింద్ కుమార్, జయేష్ రంజన్, సోమేశ్ కుమార్ లాంటి అధికారులు చందాలు ఇవ్వాలని ప్రోత్సహిస్తున్నారు. అధికారులు అధికారుల్లా వ్యవహరించండి... బీఆర్ఎస్ కార్యకర్తల్లా కాదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ కాంగ్రెస్ పార్టీకి సాయం చేస్తున్న 75 మంది లిస్టును తయారు చేశారట... ఆ లిస్టును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ఇచ్చారు. కొంతమందిని కేటీఆరే స్వయంగా బెదిరిస్తున్నారట. కాంగ్రెస్ కార్యకర్తలు 45రోజులు అకుంఠిత దీక్షతో పనిచేస్తే అధికారం మనదే.. డిసెంబర్ 9వ తేదీన ఇందిరమ్మ రాజ్యం ఏర్పడటం ఖాయం. ఎల్బీ స్టేడియంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెట్టడం ఖాయం. తెలంగాణను కేసీఆర్ తాగుబోతుల అడ్డాగా మార్చారు. కాంగ్రెస్ ఏం చేసిందంటూ బావ, బామ్మర్ధులు నోరు పారేసుకుంటున్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందించింది కాంగ్రెస్ కాదా..? కేటీఆర్.. మీరు అనుభవిస్తున్న ఈ పదవులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష.. సోనియమ్మ దయతోనే మీకు మంత్రి పదవులు దక్కాయి. సీఎం కేసీఆర్ తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని సోనియాగాంధీ తొమ్మిదేళ్లు ఎదురుచూశారు. 4కోట్ల ప్రజలను మోసగించినట్లే కేసీఆర్ సోనియాగాంధీ గారిని మోసం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయి. అందుకే సెప్టెంబర్ 17 వ తేదీన సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరతాం. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ కూడా మోదీ, కిషన్‌రెడ్డి, రాజాసింగ్‌లా మాట్లాడుతున్నారు. నన్ను భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేయాలంటున్నారు. భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చేందుకు నేను సిద్ధం... మీరు సిద్ధంగా ఉన్నారా' అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

## న్యూస్ క్లిక్‌కు బిగుస్తోన్న సీబీఐ ఉచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు సోదాలు చేపట్టారు. ప్రబీర్‌తో పాటు హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు. నిధులు వ్యవహారం గురించి వారిని ప్రశ్నిస్తున్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు న్యూస్ క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ప్రబీర్‌పై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉండటంతో సీబీఐ కూడా రంగంలోకి దిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. దీంతో న్యూస్ క్లిక్‌కు సీబీఐ ఉచ్చు బిగుస్తోంది. అయితే, 'న్యూస్ క్లిక్' వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ తదితరులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, వాస్తవానికి, తీవ్రవాదం మినహా మరే ఇతర నేరాలను వెల్లడించని అస్పష్టమైన ఆరోపణల సమ్మేళనంగా వుంది. 'న్యూస్ క్లిక్'లో ప్రచురితమైన ఏ వార్తా కథనం లేదా సమాచారాన్ని ఉటంకించకుండానే, దేశ భద్రతను దెబ్బ తీయడానికి కుట్ర పన్నడం దగ్గర నుండి 2019 పార్లమెంట్ ఎన్నికలకు అంతరాయం కలిగించడం వరకు, ప్రభుత్వంపై అసంతృప్తికి కారణమవడం నుండి కీలక సేవలకు అంతరాయం కలిగించడం వరకు అనేక నేరాలకు పాల్పడ్డారంటూ ఎఫ్ఐఆర్ పేర్కొంది. కుట్రకు పాల్పడ్డారని, వివిధ గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నించారంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యు.ఎ.పి.ఎ-ఉపా), ఐపిసి నిబంధనలను వర్తింపచేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపంగా లేదా తీవ్రవాద చర్యగా పేర్కొనగలిగే ఎలాంటి విధ్వంసకర చర్యను ఆ ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించకపోవడం అన్నింటి కంటే గుర్తుంచుకోదగ్గ అంశంగా వుంది. ప్రభుత్వంపై అసంతృప్తిని రగిల్చి, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దెబ్బ తీసే, దేశ ఐక్యత, భద్రతకు ముప్పు కలిగించే లక్ష్యంతో, శత్రువులు భారత్ లోక అక్రమంగా విదేశీ నిధులను చొప్పించారనే సాధారణ వర్ణన మాత్రమే ఆ ఎఫ్ఐఆర్‌లో వుంది. అరుణాచల్ ప్రదేశ్, కాశ్మీర్‌లు భారత్‌లో భాగం కాదని చూపించే ఇ-మెయిల్స్ మార్పిడి ప్రాతిపదికగా కుట్ర జరిగిందంటూ ఎఫ్ఐఆర్ ప్రస్తావించింది. 2020-21లో రైతుల ఆందోళన సుదీర్ఘంగా సాగేలా చూసేందుకు ప్రయత్నాలు జరిగాయని, తద్వారా సేవలు, ఇతర నిత్యావసర సరఫరాలకు ఆటంకం కలిగిందని ఎఫ్ఐఆర్ పేర్కొంది. మొత్తంమీద, 'న్యూస్ క్లిక్'కు అమెరికన్ కోటీశ్వరుడు నెవి÷-లలె రారు సింగమ్ జరిపే చెల్లింపులు, అలాగే ఆ వెబ్‌సైట్ జర్నలిస్టు సమాచారాన్ని కలిపి దేశ భద్రతను దెబ్బ తీసేందుకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలను రెచ్చగొట్టేందుకు, తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసేందుకు చైనా నిధులను వినియోగిస్తున్నారనే ఒక కేసును రూపొందించేందుకు పోలీసులు ప్రయత్నించారనేది స్పష్టమైంది. దీనికి యు.ఎ.పి.ఎ (ఉపా) కూడా అనుకూలంగా వుంటుంది. ఇక, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చైనా కుట్ర సిద్ధాంతాన్ని పాలక బిజెపి వాడుకునేందుకు కూడా అవకాశం వుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






# ఈ నెల 16న వస్తున్న
# సైంధవ్ టీజర్

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి సైంధవ్ వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రాన్ని హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను అక్టోబర్ 16న లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. మిషన్‌లో బిజీగా ఉన్న వెంకీ టీజర్ అప్‌డేట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంతో నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచయం చేస్తూ ఇప్పటికే విడుదల చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా కనిపించనుంది. రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో నటిస్తున్నాడు. చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన సైంధవ్ గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. సైంధవ్.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో 2024 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.






# బ్లాక్ డ్రెస్‌లో అదరగొడుతోంది..

యంగ్ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.సీరియల్ నటిగా కెరీర్‌ను ప్రారంభించిన పాయల్ రాజ్ పుత్ పంజా బీ, హిందీ చిత్రాలతో నటిగా మారింది.ఆ తర్వాత నేరుగా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి అదరగొట్టింది. పాయల్ 'ఆర్స్ ఎక్స 100'సినిమా తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మొదటి చిత్రంతోనే పాయల్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తన బోల్డ్ పెర్ఫామెన్స్తో మతులు పోగొట్టింది. అప్పట్లో ఈ భామ అందాల ఆరబోత టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారింది.. ఆ తరువాత ఇక్కడ ఆమె . 'సీత', 'ఆర్డీఎక్స్ లవ్', 'వెంకీ మామా', 'డిస్కో రాజా', 'అనగనగ ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా' వంటి సినిమాల్లో మెరిసింది. అయితే కొన్నాళ్లుగా ఈ ముద్దుగుమ్మ సినీ కెరీర్ అంతా సాఫీగా సాగడం లేదు.తమిళంలోకీ ఎంట్రీ ఇచ్చినా కూడా అక్కడా సరైన సినిమా పడలే దు. నటించిన చిత్రాలూ ఆశించిన విజయాలను ఇవ్వలేదు. దీంతో మరోసారి తన మొదటి సినిమా 'ఆర్ ఎక్స్100' డైరెక్టర్ అజయ్ భూపతితో చేతులు కలిపింది.వీరిద్దరి కాంబోలో ప్రస్తుతం 'మంగళవారం' సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ చిత్రంలో పాయల్ లుక్ ఎంతగానో ఆకట్టుకోబోతోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, సాంగ్స్ సినిమాపై ఆసక్తిని పెంచేశాయి. ఈ క్రమంలో ప్రమోషన్స్ ను కూడా ఎంతో ఆసక్తికరంగా నిర్వహిస్తున్నారు.పాయల్ ఈ సినిమాపైనే ప్రస్తుతం భారీగా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఈ క్రమంలోనే పాయల్ కూడా తన అభిమానులను మరింతగా ఆకట్టుకునేందుకు నెట్టింట తెగ సందడి చేస్తోంది.

# కష్టాలను తట్టుకుని ముందుకు సాగా: రవితేజ

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ తొలిసారి పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావుతో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రవితేజ టీం. ప్రమోషన్స్ టైంలో ఏదో ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. తాను ఈ స్థాయికి రావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ఇప్పుడు కెరీర్ తొలినాళ్లలో తాను పడ్డ ప్రతీ కష్టాన్ని, ఇబ్బందులను ప్రేమిస్తున్నానని చెప్పుకొచ్చాడు రవితేజ. కెరీర్‌లో నిలదొక్కుకునే సమయంలో ప్రతి ఒక్క రోజును గుర్తుంచుకుంటా. ప్రతీ కష్టాన్ని ఎంజాయ్ చేస్తా. నేనెప్పుడూ నిరాశ పడలేదు. ఏదో ఒక రోజు నిలదొక్కుకుంటానని నాకు తెలుసు.. అని చెప్పుకొచ్చాడు.

ఇప్పుడీ కామెంట్స్ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్నాయి. ఇటీవలే హిందీ ప్రమోషన్స్ లో భాగంగా జరిపిన చిట్‌చాట్‌లో అనుపమ్ ఖేర్, రవితేజ మధ్య జరిగిన ఓ సంఘటన తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. 1988లో రవితేజ నాతో ఫొటో దిగుతానని అడిగాడు. కానీ నేను తిరస్కరించానన్నాడు అనుపమ్ ఖేర్. అయితే అప్పట్లో తన దురుసు ప్రవర్తనను గుర్తు చేసుకొని.. రవితేజకు క్షమాపణలు చెప్పారు అనుపమ్ ఖేర్. ఈ వీడియో కూడా నెట్టింట వైరల్ అవుతోంది. 1970స్ కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథగా పాన్ ఇండియా స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ సోదరి నుపుర్ సనన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.

